జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ | గురువారం 18 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 135 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.25, సూర్యాస్తమయం 6.28, చంద్రోదయం చంద్రాస్తమయం 3.20-3.38 బహుళ ద్వాదశి సా. 4.11 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 7.25 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 1.51 వరకు తదుపరి కృత్తిక కరణం తైతుల సా.4.11 వరకు తదుపరి గరజి రా.3.06 వరకు తదుపరి వణజి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# అధికార పార్టీ అండదండలే

## రైతులకు తోవ లేకుండా చేస్తున్న నాయకులు

- అధికారుల అండదండలతోనే సాగునీటి కాలువలను కబ్జా
- పట్టించుకోని అధికారులు
- మరికొన్ని ప్రాంతాల్లో సాగునీటి కాలువలను మురికి కూపాలుగా మారుస్తున్న వైనం



# తాడ్వాయి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




- స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్, స్టేషన్ రికార్డుల నిర్వహణపై సమీక్ష
- ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలి
- మహిళలపై జరిగే నేరాలు, పోక్సో చట్టం, సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి : జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా పనిచేసి ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడాలి



కామారెడ్డి పట్టణంలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పై నియోజకవర్గ స్థాయి శిక్షణ సదస్సు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేకంగా ముద్రించిన బుక్ లెట్ లు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు బిఎల్ఏలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ. ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దానిని కాపాడటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో కొనసాగుతున్నాడో లేదో పరిశీలించాలని సూచించారు.

బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ఆయన, ముఖ్యంగా బీజేపీ వ్యతిరేక ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.

# తాడ్వాయి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్, స్టేషన్ రికార్డుల నిర్వహణపై సమీక్ష**

**ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందించాలి**

**మహిళలపై జరిగే నేరాలు, పోక్సో చట్టం, సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,**




**కామారెడ్డి ప్రతినిధి జూన్ 17. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ యం.రాజేష్ చంద్ర, తాడ్వాయి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్, స్టేషన్ రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల స్థితిగతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను సమీక్షించిన ఎస్పీ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదు నమోదు నుంచి చార్జిషీట్ దాఖలు వరకు ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, పోక్సో చట్టం, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామస్థాయిలో పోలీసు-ప్రజా సంబంధాలను బలోపేతం చేస్తూ ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలకు సులభంగా, పారదర్శకంగా పోలీసు సేవలు అందేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, వారి సమస్యలను ఓపికగా విని తగిన పరిష్కారం చూపుతూ పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని ఆదేశించారు.

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా పనిచేసి ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడాలి

**ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ**



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 17.** (ప్రజాజ్యోతి) కామారెడ్డి పట్టణంలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పై నియోజకవర్గ స్థాయి శిక్షణ సదస్సు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేకంగా ముద్రించిన బుక్ లెట్ లు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు బిఎల్ఏలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ. ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దానిని కాపాడటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో కొనసాగుతున్నాడో లేదో పరిశీలించాలని సూచించారు.

బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ఆయన, ముఖ్యంగా బీజేపీ వ్యతిరేక ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.

అదే సమయంలో బోగస్ ఓట్లను సృష్టించి ఎన్నికల్లో అనైతిక లబ్ధి పొందాలనే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు.

ఇటువంటి ప్రయత్నాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమర్థంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మైనార్టీలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు మరియు ఇతర బలహీన వర్గాలకు చెందిన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి గ్రామంలో, ప్రతి బూత్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) చురుకుగా పనిచేస్తూ స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన యువతను కొత్త ఓటర్లుగా నమోదు చేయించి వారి ఓటు హక్కును కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్న షబ్బీర్ అలీ తాను గత 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి, గాంధీ కుటుంబానికి ఒక సాధారణ సైనికుడిలా సేవలందిస్తున్నానని చెప్పారు. రాజకీయ జీవితంలో ఎన్నో అవమానాలు, ఒత్తిడులు, ప్రలోభాలు ఎదురైనా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు సాగానని తెలిపారు. నలుగురు ముఖ్యమంత్రుల మంత్రివర్గాల్లో పనిచేసిన అనుభవం తనకు ఉందని, ఆ కాలమంతా కాంగ్రెస్ కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం కృషి చేశానని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో నేటి కార్యకర్తలు కూడా వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఓటరు జాబితాల పరిశీలన అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తన పరిధిలోని ప్రతి కుటుంబాన్ని సంప్రదించి ఎవరి ఓటు కూడా తొలగిపోకుండా చూడాలని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయవచ్చని తెలిపారు. ఈ శిక్షణ సదస్సులో మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఐరన్ సందీప్, మండల అధ్యక్షులు

నరేందర్ రెడ్డి, రాజా గౌడ్, రమేష్ గౌడ్, నౌసిలాల్ , పాతరాజు, ఆశ బోయిన శ్రీనివాస్, అంకం కృష్ణారావు, మాజీ మండల అధ్యక్షులు, పండ్ల రాజు ,భీమ్ రెడ్డి, యాదవ రెడ్డి, సుతారీ రమేష్, అనంతరెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి,

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సుదర్శన్,

గోనె శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు భూమని బాలరాజ్ ఎస్టీ సెల్, రెడ్డి నాయక్, బీసీ సెల్, పుట్నాల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కారంగుల అశోక్ రెడ్డి, నిమ్మ మోహన్ రెడ్డి, తిరుమల గౌడ్,

శ్యామ్ రెడ్డి, వైద్య కృష్ణ రావు, ఆనంద్ రావు, పున్న రాజేశ్వర్, చాట్ల రాజేశ్వర్, మసూద్ అలీ, కన్నయ్య, మాజీ కౌన్సిలర్ లు బుజ్జి, కౌన్సిలర్లు, లడ్డు, అంజద్, మాజీద్, వాజిద్, కళ్లెం సత్యం , గ్యార సాయిలు, రామ్మోహన్, యూనిస్,

పేరు, ముబషీర్, అలీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీసీసీ ప్రతినిధులు, బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న మల్లారెడ్డి గ్రామంలో అక్షరాభ్యాసం కార్యక్రమం

**విద్యార్థులకు విద్యారంభ వేడుకలు... చిన్నారులకు ఆశీర్వాదాలు అందించిన ప్రజాప్రతినిధులు**

**కామారెడ్డి రూరల్ జూన్ 17 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల (పి ఎం సి స్కూల్)లో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యా దేవత సరస్వతీదేవిని ప్రార్థించి, చిన్నారుల చేత మొదటి అక్షరాలను దిద్దిస్తూ వారి విద్యాభ్యాసానికి శుభారంభం పలికారు. విద్య అనేది ప్రతి చిన్నారి జీవితాన్ని తీర్చిదిద్దే మహత్తర ఆయుధమని, నేటి చిన్నారులే రేపటి భారతదేశానికి బంగారు భవిష్యత్తు అని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లక్ష్మీరాజు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వదించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి అనేక సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామా గౌడ్, ఉప సర్పంచ్ కమ్మరి స్వప్న లక్ష్మీనారాయణ, గ్రామ అధ్యక్షులు కమ్మరి సిద్దారములు, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని, విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన, నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలకు ప్రతిరోజూ పంపించాలని కోరారు.

అనంతరం చిన్నారులకు పాఠశాల ఉపాధ్యాయులు స్వాగతం పలికి, మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య అక్షరాభ్యాసంలో పాల్గొనగా, తల్లిదండ్రులు తమ పిల్లల విద్యారంభాన్ని చూసి సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థుల చిరునవ్వులు, తల్లిదండ్రుల ఆనందం, ప్రజాప్రతినిధుల ప్రోత్సాహంతో ఈ అక్షరాభ్యాస కార్యక్రమం చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఎంతో ఉత్సాహభరితంగా, విజయవంతంగా ముగిసింది. కొత్త విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందరూ ఆకాంక్షించారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఎంఈవో వెంకన్న హెచ్చరిక



**బీర్కూర్, (ప్రజా జ్యోతి)జూన్ 17:** బీర్కూర్ మండలంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) వెంకన్న బుధవారం విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని పాఠశాలల యాజమాన్యాలకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరించిన ఏ పాఠశాలపైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విద్యార్థుల నుంచి నోట్‌బుక్స్, యూనిఫాంలు, అధిక ఫీజులు లేదా డొనేషన్లు బలవంతంగా వసూలు చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపే చర్యలకు పాల్పడితే సంబంధిత పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యాశాఖ నిబంధనలను అతిక్రమించిన యాజమాన్యాలపై కేసులు నమోదు చేసి, చట్టరీత్యా శిక్షలు విధించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని ఎంఈవో వెంకన్న సూచించారు. సమావేశంలో మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ




**నాగిరెడ్డిపేట్,జూన్17(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను గ్రామా సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి సమాజంలో ఆదర్శ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వినోద ,రాజశేఖర్ , రాజు కుమార్, సందీప్ గౌతమి,రాధ, షహీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ను జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శన




**కామారెడ్డి ప్రతినిధి జూన్ 17. (ప్రజాజ్యోతి)** బుధవారం జడ్పీ ఉన్నత పాఠశాల, పాల్వంచను జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ సందర్శించారు. సందర్శనలో భాగంగా పాఠశాలలోని తరగతి గదులు, అటల్ టింకరింగ్ ల్యాబ్ (ఏటీఎల్), సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, అలాగే రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు.అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణి చేశారు పాఠశాలలో నెలకొల్పిన విద్యా వాతావరణం, పరిశుభ్రత, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ల్యాబ్‌ల నిర్వహణ, మౌలిక వసతులను పరిశీలించిన అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలు, పిఎం శ్రీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖ అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఏఎస్ఓ రమణ రావ్, ఎంఈఓ రామ్ మనోహర్ రావ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మైనారిటీ బాలికల గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు




**కామారెడ్డి ప్రతినిధి జూన్ 17. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న మైనారిటీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి. ప్రణీత తెలిపారు. 5, 6, 7, 8వ తరగతులు, ఇంటర్ ఎంపీసీ బైపిసి, కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఎంపికైన విద్యార్థినులకు ఉచిత విద్య, వసతి, దుస్తులు, భోజనం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు గురుకులాన్ని లేదా 7995057920 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# మునగ ఉత్పత్తులతో ఆరోగ్య విప్లవానికి శ్రీకారం

## ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా యువ పారిశ్రామికవేత్త నిఖిల్ కంధారి వినూత్న ప్రయత్నం

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా 'కంధూరీస్ ఫామ్ ప్రొడక్ట్స్' ప్రారంభం




**కామారెడ్డి, రూరల్ జూన్ 17 (ప్రజా జ్యోతి):** ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రజల్లో పెంపొందించడంతో పాటు సహజసిద్ధమైన పోషకాహార ఉత్పత్తులను ప్రతి ఇంటికి చేరవేయాలనే లక్ష్యంతో కామారెడ్డి పట్టణానికి చెందిన యువ పారిశ్రామికవేత్త నిఖిల్ కంధారి వినూత్న అడుగు వేశారు. ఆధునిక విద్యాభ్యాసం, విదేశీ ఉద్యోగ అనుభవాన్ని ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే విధంగా మలుస్తూ "నిఖిల్ డీహైడ్రేటెడ్ ఫుడ్స్" ఆధ్వర్యంలో "కంధూరీస్ ఫామ్ ప్రొడక్ట్స్" పేరుతో ఆరోగ్యకర ఆహార ఉత్పత్తుల తయారీ సంస్థను ప్రారంభించారు. కామారెడ్డికి చెందిన సీపీఎం నాయకులు చంద్రశేఖర్ కుమారుడైన నిఖిల్ కంధూరి హోటల్ మేనేజ్‌మెంట్‌లో పట్టా పొందిన అనంతరం ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మాస్టర్స్ పూర్తి చేశారు. అనంతరం అంతర్జాతీయ క్రూయిజ్ లైన్స్‌లో ఉద్యోగం చేస్తూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారానికి ఇస్తున్న ప్రాధాన్యతను దగ్గరగా పరిశీలించారు. విదేశాల్లో సంపాదించిన అనుభవాన్ని స్వదేశ ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే విధంగా మార్చాలనే సంకల్పంతో ఉద్యోగాన్ని వీడి స్వస్థలంలో పరిశ్రమను స్థాపించారు. ఈ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై నిఖిల్ కంధూరిని అభినందించారు. యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా, కొత్త ఆలోచనలతో స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని సూచించారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ లాలు నాయక్ సంస్థను ప్రారంభించి, స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించే ఇలాంటి పరిశ్రమలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ప్రాజెక్టు విజయవంతం కావడానికి రచన మేడం పూర్తి సహకారం అందించారు.

ప్రస్తుతం ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్డ్ ఆహారాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా మునగ ఆధారిత ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు నిఖిల్ కంధూరి తెలిపారు. మునగలో సమృద్ధిగా ఉండే విటమిన్లు, ఖనిజ లవణాలు, ప్రోటీన్లు, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు పోషకాహార లోపాలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.

ప్రస్తుతం తమ సంస్థ ద్వారా మునగ ఆకు పౌడర్, మునగ ఆకు పప్పుల పొడి మిక్స్, మునగ ఆకు కారం పొడి మిక్స్ వంటి ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తయారు చేసి ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. అనే నినాదంతో రైతుల నుంచి నేరుగా సేకరించిన నాణ్యమైన ముడి పదార్థాలతో సహజసిద్ధమైన, స్వచ్ఛమైన ఆహార ఉత్పత్తులను ప్రతి కుటుంబానికి అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

భవిష్యత్తులో మరిన్ని సహజసిద్ధమైన పోషకాహార ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుకురావడంతో పాటు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రైతులకు మెరుగైన మార్కెట్‌ను అందించడం, ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యాలని నిఖిల్ కంధూరి వెల్లడించారు.

ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు నిఖిల్ కంధూరికి శుభాకాంక్షలు తెలియజేశారు. విదేశాల్లో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ స్వస్థలానికి వచ్చి ఆరోగ్యకర ఆహార ఉత్పత్తుల పరిశ్రమను స్థాపించడం యువతకు ఆదర్శమని కొనియాడారు. స్థానికంగా పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా నిఖిల్ చేపట్టిన ఈ ప్రయత్నం అభినందనీయమని ప్రశంసించారు.


# పుస్తకాల అట్టలు - స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు


జె.జె.సి.పి. బాబూరావు

రీసెర్చ్ స్కాలర్







**రామారెడ్డి జూన్ 17 (ప్రజాజ్యోతి)** భారత స్వాతంత్ర్య పోరాటంలో వీరోచితంగా పాల్గొని అపూర్వ త్యాగాలు, అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించి ఆంగ్లేయులతో పోరాడిన భారత స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను భావి తరానికి ముఖ్యంగా విద్యార్థులకు తెలియజేసేందుకు ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నశీర్ అహమ్మద్ తెలుగు రాష్ట్రాలలో పాఠశాలల ప్రారంభం వేళ అక్షరాల లక్ష 'నేమ్ స్టిక్కర్ల' కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించడం హర్షణీయం. ఈ రకంగా ఆయన చేస్తున్న ఈ కృషి మూలంగా 'భారత స్వాతంత్ర్య సమరయోధుల పోరాట చరిత్రలను విద్యార్థులు సులువుగా అవగాహన చేసుకునేందుకు ఎంతగానో దోహదపడుతున్నాయి. పాఠ్య పుస్తకాల అట్టల మీద అంటించుకునే లక్ష 'నేమ్ స్టిక్కర్ల' పంపిణీ కార్యక్రమాన్ని సయ్యద్ నశీర్ అహమ్మద్ మొదటగా 2018 లో ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు నాలుగేళ్ల పాటు ఆయన ఆరు లక్షల నేమ్ స్టిక్కర్లు ముద్రించి దేశంలోని వందలాది పాఠశాలలోని వేలాది విద్యార్థులకు అందజేసి భారతదేశంలోనే సరికొత్త చరిత్రను సృష్టించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ఈ రకంగా ఆయన స్వాతంత్ర్య సమరయోధుల స్టిక్కర్లు అందజేయడం చాలా అరుదైన విషయం.

**పుస్తకాల మీద వేసుకునే అట్టలు..!**

దాదాపు నాలుగు నెలల పాటు సురక్షితంగా ఉంటాయి. సహజంగా పాఠశాలల విద్యార్థులు తమకు ఇష్టమైన చలనచిత్ర నటులు, క్రికెట్ క్రీడాకారులతో కూడిన నేమ్ స్టికర్లను పుస్తకాల అట్టలకు ఉపయోగిస్తుంటారు. కాని దీనికి భిన్నంగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలు, క్లుప్తంగా ఆ యోధుల పోరాటాల వివరాలను నేమ్ స్టిక్కర్ల మీద అంటించడం మూలంగా ఇటు విద్యార్థులు, విద్యార్థుల ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు కూడా ఆ స్టిక్కర్లు మీద ఉన్న స్వాతంత్ర్య సమరయోధుల వివరాలు తెలుసుకునే విధంగా సయ్యద్ నశీర్ అహమ్మద్ ముందుచూపుతో శ్రమించారు.

**ఈ నేమ్ స్టిక్కర్ల మీద..!**

విద్యార్థుల పేర్లు, పుస్తకాల వివరాలు, పాఠశాల వివరాలు రాసుకోవడానికి మాత్రమే పరిమితం కాకుండా స్వాతంత్ర్య సమరయోధుల రంగుల చిత్రాలు, వారి జనన-మరణాల వివరాలు, స్వాతంత్ర్య సంగ్రామంలో వారు చేసిన కృషిని తెలియజేసే విధంగా సయ్యద్ నశీర్ అహమ్మద్ ఏక వాక్య సమాచారంతో 'సూక్ష్మంలో మోక్షం'లా రూపొందించిన తీరు అత్యద్భుతం. 'పుస్తకాల వైపు చూసినప్పుడు అసంకల్పితంగా విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు ప్రతిబింబించడం మూలంగా వారి పోరాటాల ఘట్టాలు విద్యార్థుల మస్తిష్కాలలో కలకాలం నిలిచిపోయే విధంగా ఆయన ఈ 'నేమ్ స్టిక్కర్ల'ను రూపొందించడం గమనార్హం. ఆ రకంగా భావి విద్యార్థులను అత్యద్భుతంగా ఆకట్టుకునే విధంగా 'నేమ్ స్టిక్కర్ల'ను రూపొందించడంలో ఆయన విశేషంగా కృషి చేశారు.

**మాతృభూమి విముక్తి పోరాటంలో..!**

పాల్గొని అపూర్వ త్యాగాలు, అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శిస్తూ ఆంగ్లేయులతో పోరాడిన భారత స్వాతంత్ర్య సమరయోధులను పోరాట చరిత్రలను నేటి తరానికి సంక్షిప్తంగా తెలియజేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సయ్యద్ నశీర్ అహమ్మద్ ఈ కార్యక్రమాన్ని క్రమానుగతంగా కొనసాగిస్తూ ముందుకు సాగిపోతుండడం గొప్ప విషయం. అనేక అవాంతరాలు, అవరోధాలు సంభవించినను ఆయన వాటన్నింటిని దాతల ఆర్థిక చేయూతతో, సేవాసంస్థల మరియు సామాజిక కార్యకర్తల క్రియాశీలక సహకారంతో అధిగమిస్తూనే ఈ నేమ్ స్టిక్కర్ల కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలవడం ప్రశంసనీయం. ఆయన నిర్వహిస్తున్న సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మరెందరో సేవా దృక్పథాన్ని అలవరచుకుని ఆ దిశగా ముందుకు సాగాల్సిన అవసరం తప్పకుండా ఉంది. అలాగే సయ్యద్ నశీర్ అహమ్మద్ ప్రారంభించిన ఈ సరికొత్త 'నేమ్ స్టిక్కర్ల' కార్యక్రమాన్ని ముఖ్యంగా జర్నలిస్టులు ప్రజల దృష్టికి తీసుకురాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

# విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌ల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ రాజేష్



**ప్రజాజ్యోతి, బాల్కొండ జూన్ 17** ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం అందజేసిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లను బాల్కొండ గ్రామ సర్పంచ్ గాండ్ల రాజేష్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ ఇన్చార్జి ప్రధాన ప్రధానోపాధ్యాయులు ఎం ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గాండ్ల రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కార్పొరేట్ దీటుగా బోధనా వసతుల ను విద్యార్థు కల్పిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యతోపాటు , డిజిటల్ తరగతులు , విశాలమైన మైన తరగతి గదులు , అధునాతన సైన్స్ ల్యాబ్ , ఏ ఆర్ వి ఆర్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బీడీ తదితర స్కాలర్‌షిప్స్, ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోట్ బుక్స్, వర్క్ బుక్స్ , మధ్యాహ్న భోజనం, అల్పాహారం, త్వరలో ఉచితంగా 21 ఐటమ్ లో ఐటమ్స్ తో కూడిన కిట్స్ మరెన్నో మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని వాటిని వినియోగించుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి సమాజంలో ఆదర్శ పౌరులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రభుత్వం అధునాతన సౌకర్యాలను కల్పిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి అంచలంచెలుగా ఎదిగి పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు హాస్టల్ వసతి సౌకర్యం కూడా కల్పిస్తున్నామని విద్యార్థిని విద్యార్థులు దీనిని సద్విని చేసుకోవాలని అన్నారు కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు ఏం ప్రశాంత్ కుమార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామా సర్పంచ్ వ్యవహార శైలిపై ఎంపీఓకు పిర్యాదు



**నాగిరెడ్డిపేట్,జూన్17(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట్ మండలంలోని బేజ్గం చెరువు తండా గ్రామా సర్పంచ్ వ్యవహార శైలిపై బేజ్గం చెరువు తాండవాసులు బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీఓ ప్రభాకర్ చారికి పిర్యాదు చేశారు.రాష్ట్రం ప్రభుత్వం గ్రామా సమస్యల కొరకు నిర్వహించే గ్రామ సభను పంచాయతీ కార్యాలయంలో కాకుండ ఎర్రకుండ తండాలో నిర్వహించాలని,గ్రామ సభను నిర్వహించే సమాచారాన్నీ వార్డు సభ్యులకు గాని,తండా వాసులకు కానీ సమాచారం ఇవ్వడంలేదని వారు ఆరోపించారు.గ్రామా సర్పంచ్ భాస్కర్ పై విచారణ చేసి న్యాయం చేయాలని తండావాసులు వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బేజ్గం చెరువు తాండ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర సివిల్ సప్లై అధికారులు



**నాగిరెడ్డిపేట్,జూన్17(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట మండలంలోని ఆయా గ్రామాల్లో గల దాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర సివిల్ సప్లై అధికారుల బృందం బుధవారం సందర్శించి పరిశీలించారు.మండలం లోని మాల్తుమ్మెద,గోలిలింగాల,చీనూర్ గ్రామాల్లోగల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.సెంట్లలోని ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేసి కొనుగోలు చేసిన ధాన్యం అలాట్ చేసిన మిల్లులకు తరలించాలని సూచించారు. సెంటర్లలో రైతులకు ఇబ్బందులు రాకుండా నిబంధనల ప్రకారం కొనుగోలు చేపట్టాలని సూచించారు. రైతుల వారిగా ట్యాబ్లో కొనుగోలు వివరాలను నమోదు చేసి రైతులకు త్వరగా డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయా సెంటర్లను పరిశీలించి కొనుగోలు వివరాలు తెల్సుకుని పలు సూచనలు చేశారు..కాగా చీనూర్ గ్రామంలో గల కొనుగోలు కేంద్రం లో రైతులకు ఎదురైన సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి 3 నెలలు అవుతున్నప్పటికీ దాన్యం తూకం కాలేదని రైతులు అధికారుల ఎదుట వాపోయారు.అలాగే తరలించిన తరుగు పేరుతో దాన్యం బస్తాలు కోత పెడుతున్నారని అధికారులకు వివరించారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ మే 31 నాటికి కొనుగోలు పూర్తి కావాల్సి ఉండగా ఇంకనూ కొనుగోలు కొనసాగుతున్న విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలించాల్సి వచ్చిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి సుదర్శన్ రెడ్డి, డిఎస్పీ శేఖర్ రెడ్డి,ఎస్పై శ్రీనివాస్ రావు,ట్రాన్స్ పోర్ట్ ఎన్ఫోర్స్ మెంట్ ఎస్పీ శ్రీదర్ రెడ్డి, డిటి సురేష్, మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఏపీఎం రాంనారాయణగౌడ్, సీఈవో సందీప్ కుమార్, సిసి లు రమేష్, నారాయణ, నజీర్,సాయులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన అధికారులకు ఘన వీడ్కోలు

ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం





**బీర్కూర్, జూన్ 17 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన భాను ప్రకాష్‌తో పాటు వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇటీవల బదిలీపై ఇతర మండలాలకు వెళ్లిన సందర్భంగా బుధవారం ఘనంగా సన్మానించారు. బీర్కూర్ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి అధికారులను సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, బీర్కూర్ మండలంలో విధులు నిర్వహించిన కాలంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలందించారని కొనియాడారు. మండల అభివృద్ధికి వారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న అధికారులు తమకు సహకరించిన ప్రజాప్రతినిధులు, సిబ్బంది, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన బాధ్యతల్లో వారు మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆకాంక్షించారు.

## మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన



**రామారెడ్డి జూన్ 17 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట్ గ్రామంలో నూతనంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మంజూరు చేసిన మహిళా సంఘ భవనానికి స్థానిక సర్పంచ్ సుద్దాల లింగం ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంజయ్య, ఏఈ సురేష్ గ్రామపంచాయతీ సెక్రటరీ నరేష్,ఏఎంసి డైరెక్టర్ సత్యం,వీడిసి వారు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుద్దాల బాలరాజు, ఐకెపిసిసి లింగం,వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పాల్గొనడం జరిగింది.

## మండల సమాఖ్య భవనం కొరకై భూమి పూజ



**బీబీపేట ప్రజా జ్యోతి జూన్ 17** బీబీపేట మండల కేంద్రంలో గల వార సంత ఆవరణ లో బుధవారం రోజున గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది, అనంతరం ముగ్గు పోయించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, గ్రామపంచాయతీ పాలకవర్గం, మండల సమైక్య అధ్యక్షురాలు సముద్రాల స్రవంతి, వి ఓ లు,సి ఏ లు, మరియు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు,

## అపెక్స్ అకాడమీ నూతన పాఠశాల ప్రారంభం

-- సర్పంచ్ బండి ప్రవీణ్





**రామారెడ్డి జూన్ 17 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవనంలో ప్రభుత్వ అనుమతులతో నూతనంగా ప్రారంభించిన అపెక్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలనుకు ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ ఘనంగా ప్రారంభించడం జరిగింది.మెరుగైన సదుపాయాలతో, నాణ్యమైన విద్యతో, అన్ని రకాల వసతులతో, అర్హత కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యను అందించాలని సదుద్దేశంతో ఈ యొక్క పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు మానసిక ఉల్లాసానికి దోహదపడే సృజనాత్మకమైన అంశాలతో కూడిన విద్యాబోధనను అందించడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ సుప్పని పుష్పలత, ప్రధానోపాధ్యాయులు సుప్పని గంగాధర్, తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు పంపిణీ

-- సర్పంచ్ బండి ప్రవీణ్



**రామారెడ్డి జూన్ 17 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్, అదేవిధంగా జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్, హై స్కూల్ లలో అదేవిధంగా ఎంపీపీ ఎస్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరల్ పీఏసీఎస్ సబ్ బ్రాంచ్‌లో యూరియా నిల్వల తనిఖీ



**గాంధారి, జూన్ 17 (ప్రజాజ్యోతి)** గాంధారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలోని నేరల్ సబ్ బ్రాంచ్‌ను బుధవారం ఆర్డీవో ప్రభాకర్, తహశీల్దార్ రేణుక చౌహాన్ మరియు వ్యవసాయ అధికారి రాజా లింగం సందర్శించి యూరియా నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గాంధారి పీఏసీఎస్ సీఈఓ కూడా వారితో కలిసి పాల్గొన్నారు.సబ్ బ్రాంచ్‌లో అందుబాటులో ఉన్న యూరియా నిల్వల వివరాలను అధికారులు పరిశీలించి, స్టాక్ రికార్డులను సరిచూశారు. రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఎరువుల పంపిణీ చేపట్టాలని, రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులు పేర్కొన్నారు.

## పిస్కాల్ గుట్ట తాండలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**గాంధారి, జూన్ 17 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని పిస్కాల్ గుట్ట తాండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను గ్రామ సర్పంచ్ బాదవత్ రేనాబాయి-రాములు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. విద్యతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాందాస్, వార్డు సభ్యుడు కోమటి భవసింగ్, బాదవత్ ప్రకాష్, భులి జగన్, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, శేఖర్, మాజీ ఉపసర్పంచ్ సురేందర్, గ్రామ పెద్దలు కార్బరి రవీందర్, చత్రు, మోహన్, దేవిసింగ్, సంతోష్, గోవింద్, సురేందర్, గంగారాం, కారోబార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిప్పరం తండాలో గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక




**గాంధారి, జూన్ 17 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని తిప్పరం తండా గ్రామపంచాయతీలో బుధవారం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ గంగారాం నాయక్, ఉపసర్పంచ్ మంజ గోపాల్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎన్నికైన కమిటీ సభ్యులను సర్పంచ్, ఉపసర్పంచ్ శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.గ్రామ అభివృద్ధికి కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## బీబీపేట చెరువు కట్టకు మరమ్మత్తులు

**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 17** బీబీపేట మండల కేంద్రంలో గల పెద్ద చెరువు కట్ట మమ్మత్తుల కై బుధవారం రోజున గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి నీటిపారుదల శాఖ డి ఈ, ఏ ఈ రవళిక చేతుల మీదుగా పూజ చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే గత సంవత్సరం వర్షాకాలం లో భారీ వర్షాలకు చెరువు కట్ట కు గండి పడడంతో అప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేసి అట్టి గండిని పూడ్చి వేయడం జరిగింది. అనంతరం ఈరోజు అట్టి గండికి శాశ్వత మరమ్మత్తుల కోసం ఇరిగేషన్ శాఖ వారు 35 లక్షల రూపాయలను విడుదల చేశారు. ఇట్టి మరమత్తుల



పనులను పూర్తి చేయడానికి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నీటి పారుదల శాఖ డి ఈ, ఏ ఈ రవళిక రెడ్డి, సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, ఎస్సార్ నగర్ సర్పంచ్ రాజా గౌడ్, షేర్ బిబిపేట్ సర్పంచ్ గౌటి దేవయ్య, వివిధ గ్రామాల ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## మాంసం దుకాణదారులతో ప్రత్యేక సమావేశం

ఆరోగ్యవంతమైన మేకల మాంసాన్నే విక్రయించాలి : సర్పంచ్ ధర్మతేజ



**బీర్కూర్, జూన్ 17 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండల కేంద్రంలోని పశువైద్య ఆసుపత్రిలో పశువైద్యాధికారి డా. విజయ్, గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ ఆధ్వర్యంలో మాంసం విక్రయ దుకాణదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరిగే ధర్మతేజ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరోగ్యవంతమైన మేకల మాంసాన్నే విక్రయించాలని సూచించారు. అనారోగ్యంతో ఉన్న జంతువులను వధించి మాంసం విక్రయించడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. పశువైద్యాధికారి డా. విజయ్ మాట్లాడుతూ మాంసం విక్రయదారులు పశువైద్య శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని, వధకు ముందు జంతువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించుకోవాలని సూచించారు. పరిశుభ్రతా ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారులకు నాణ్యమైన మాంసం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరిగే ధర్మతేజ, పశువైద్యాధికారి డా. విజయ్, ఈవో గంగారం, మాంసం విక్రయదారులు హుస్సేన్, గణేష్, శంకర్, నర్సుజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలలో పాఠ్యపుస్తకాల విక్రయాలు ఆపివేయాలి

- పాఠ్యపుస్తకాల ధరలను నియంత్రించాలి
- జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేత

టిఎన్ఎస్ఎఫ్..టిజెఎస్



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 17. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ టిఎన్ఎస్ఎఫ్,టీజేఎస్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు,టీజేఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ లు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘించి పాఠ్యపుస్తకాలను అమ్మడం జరుగుతుందని,మార్కెట్ దొరికే ధర కంటే ఎక్కువ ధరలకు పుస్తకాలను అమ్మి దోపిడీకి పాల్పడడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగింది నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేస్తున్న పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.

## గొర్రెల మృతి ఘటన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ





**కామారెడ్డి ప్రతినిధి జూన్ 17. (ప్రజాజ్యోతి)** ఇటీవల బస్వాపూర్ గ్రామానికి చెందిన కాందూరి సాయిలు కి చెందిన 140 గొర్రెలు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనను గ్రామ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. బుధవారం బస్వాపూర్ గ్రామాన్ని సందర్శించిన షబ్బీర్ అలీ బాధితుడు కాందూరి సాయిలు ని పరామర్శించి, రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కామారెడ్డి జిల్లా కలెక్టర్ తో ఫోన్‌లో మాట్లాడి, బాధిత రైతుకు తగిన నష్టపరిహారం మరియు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మిగిలిన గొర్రెలకు వెంటనే వైద్య సేవలు అందించాలని వెటర్నరీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , బస్వాపూర్ సర్పంచ్ తుడుం పద్మ, భిక్నూర్ సర్పంచ్ రేఖ, గుర్జకుంట సర్పంచ్ సంతోష్ రెడ్డి, భిక్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బాగారెడ్డి, సిద్దారములు గారు, జీవన్, ఎంఆర్ఓ, వెటర్నరీ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రశాంత్

-నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే



**నాగిరెడ్డిపేట్,జూన్17 (ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా మేకల ప్రశాంత్ నియామకం అయ్యారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా చెరెందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ మండల యువజన నాయకుడు రంజిత్



**రామారెడ్డి జూన్ 17 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి,తాడ్వాయి, నాగిరెడ్డిపేట, రామారెడ్డి,మండలాల యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షులకు నియామక పత్రాల అందజేత అధ్యక్షులు గా నియామక పత్రాలు అందుకున్న వారిలో గాంధారి మండల యూత్ అధ్యక్షుడు రాజు,తాడ్వాయి మండలం యూత్ అధ్యక్షుడు ప్రశాంత్ ,రామారెడ్డి మండల యూత్ అధ్యక్షులుగా రంజిత్ నాగిరెడ్డిపేట ప్రశాంత్ ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాల యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షులకు నియామక పత్రాలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన అధ్యక్షులు యువత సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.యువతను సంఘటితం చేసి ప్రజా సమస్యలపై పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. నియామక పత్రాలు అందుకున్న నూతన అధ్యక్షులు పార్టీ తమ పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సర్దార్ నాయక్,ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్,సురేందర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తడి హిప్పర్గ గ్రామంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ




**బిచ్కుంద జూన్ 17 (ప్రజాజ్యోతి)** మద్నూర్ మండలంలోని తడి హిప్పర్గ. యూ. పి. ఎస్.పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్.పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. విద్యతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్. హెడమాస్టర్ మల్లారి.ఉపసర్పంచ్ అంజలి ప్రలాడ్. వార్డు సభ్యుడు. విశ్వజిత అల్లంవార్. తదితరులు పాల్గొన్నారు,ద

# కర్సం మోహన్ మరణం బాధాకరం: ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) జూన్. 17** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు కర్సం మోహన్ అకాల మరణం పార్టీకి తీరని లోటులి మోహన్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ తెలంగాణ ఉద్యమకారుడు కర్సం మోహన్ అకాల మరణం పార్టీకి తీరని లోటని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి విచారం వ్యక్తం చేశారు. బుధవారం గ్రామంలో జరిగిన మోహన్ అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అంతకుముందు వారి నివాసం వద్ద మోహన్ పార్థివదేహం వద్ద పూల మాలను వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి.. ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీలో చురుకుగా ఉండే మోహన్ అకాల మరణం తనను కలచివేసిందన్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, నాయకులు బాల్ రాజు, ఉమ్మాజి నరేష్, బోర్గం శ్రీనివాస్, కాస్ప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీ సరిహద్దులను గుర్తించాలి



**నాగిరెడ్డిపేట్,జూన్17(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట మండలం గోపాల్ పెట్ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎస్సీ కాలనీకి సంబంధించిన సరిహద్దులను గుర్తించాలని కోరుతూ కాలనీ వాసులు బుధవారం మండల కేంద్రంలోని గ్రామా పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు.మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ సమీపంలో నూతనంగా వెంచర్ నిర్మాణం జరుగుతుందని,కానీ ఎస్సీ కాలనీ కి సంబంధించిన హద్దులు గుర్తించి హద్దు కడీలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో ఎస్సీ కాలనీ వాసులు కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గులాం హుస్సేన్,కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఆర్ ప్రగతి పాఠశాల అడ్మిషన్లు ప్రారంభం

కరస్పాండెంట్ బిట్ల అవినాష్




**రామారెడ్డి జూన్ 17 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ పాఠశాల నూతన ఆధ్యాయనలతో నూతన వొరవడితో ఎస్ఆర్ఆర్ ప్రగతి పాఠశాల లో ఈయొక్క విద్యా సంవత్సరానికి గాను నూతన అకాడమీకి అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని కరస్పాండెంట్ అవినాష్ తెలిపారు. ఈ యొక్క పాఠశాలలో నైపుణ్యం, అనుభవం కలిగిన, ఉపాధ్యాయుల సిబ్బందితో చక్కటి విద్యను బోధించడం మా పాఠశాల యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

# అంతాపూర్ గ్రామంలో నవశకం: మద్యపాన నిషేధం కోసం యువత శ్రీకారం!



**బిచ్కుంద (ప్రజాజ్యోతి )జూన్ 17**గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావడమే కాకుండా, సామాజిక మార్పు కోసం అంతాపూర్ గ్రామ యువత నడుం బిగించారు. సమాజానికి హానికరమైన మద్యపానాన్ని తమ గ్రామం నుంచి తరిమికొట్టేందుకు వారు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు స్థానికంగా అభినందనలు అందుకుంటోంది.ముఖ్య అంశాలు: గ్రామ సభకు డిమాండ్: గ్రామంలో మద్యపాన నిషేధం అమలు చేయాలని కోరుతూ, దీనిపై చర్చించేందుకు ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేయాలని కోరుతూ అంతాపూర్ గ్రామ యువకులు పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. సానుకూల స్పందన: యువత చేస్తున్న ఈ ప్రయత్నాన్ని గౌరవ పంచాయతీ కార్యదర్శి నవీన్ గారు అభినందించారు. గ్రామం బాగుకోసం యువత చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. అత్యవసర సమావేశం: యువకుల వినతిని స్వీకరించిన నవీన్ గారు, త్వరలోనే గ్రామ సభను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన గ్రామ యువకులు, తమ విన్నపానికి సానుకూలంగా స్పందించిన పంచాయతీ కార్యదర్శి నవీన్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామమంతా ఐక్యంగా ఉండి, మద్యపాన రహిత గ్రామంగా అంతాపూర్ ను తీర్చిదిద్దుతామని యువత ధీమా వ్యక్తం చేస్తున్నారు. నిజాయితీతో కూడిన ఈ ప్రయత్నం అంతాపూర్ గ్రామానికి ఆదర్శంగా నిలవాలని ఆశిద్దాం!

# బీర్కూర్‌లో చోరీ కేసు ఛేదన

నిందితుడి అరెస్ట్



**బీర్కూర్, (ప్రజా జ్యోతి)జూన్ 17:** బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన వడ్ల రాజు ఇంట్లో ఈ నెల 12న జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి కొంతమేర బంగారం స్వాధీనం చేసుకున్నారు. బాధితుడు వడ్ల రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బీర్కూర్ ఎస్సై రాములు దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా సేకరించిన ఆధారాల మేరకు నిందితుడిని గుర్తించి బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ

-- సర్పంచ్ దొకి లచ్చయ్య



**రామారెడ్డి జూన్ 17 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్థానిక సర్పంచ్ లచ్చయ్య ఆధ్వర్యంలో పాఠశాలలోని పిల్లలకు పుస్తకాలు, పలకలు, పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పుస్తకాలు పలకలు సద్వినియోగం చేసుకొని మంచి ఉన్నతమైన నాణ్యమైన చదువును నేర్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రమేష్, సెక్రెటరీ సత్యవతి, అంగన్వాడి టీచర్ సుజాత, గ్రామా జిపిఓ స్వామి, లబ్ధిదారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోలీసు వారి సూచన




**కామారెడ్డి టౌన్ జూన్ 17 (ప్రజాజ్యోతి)** పాఠశాలలు ప్రారంభమై నూతన విద్యా సంవత్సరంలో అడుగు పెడుతున్న విద్యార్థులకు కామారెడ్డి పోలీస్ వారి తరపున శుభాకాంక్షలు తెలుపుతు, విద్యార్థులు కొత్త ఉత్సాహం, కొత్త ఆశలతో విద్యాలయాలలో అడుగు పెడుతున్నారు.మీ రక్షణ మా బాధ్యత స్వేచ్ఛగా చదువుకోవాలి, ఉపాధ్యాయులు నేర్పే పాఠాలు శ్రద్ధగా నేర్చుకోవాలి, కష్టపడి చదువుకోవాలి. తోటివారితో స్నేహంగా ఉండాలి, చెడు అలవాట్లకు గురి కావద్దు.మీ లక్ష్యాలను చేరుకోవడానికి మరియు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవడానికి జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించండి రోడ్డు ప్రయాణంలో అప్రమత్తత పాఠశాల లేదా కళాశాలకు వెళ్లేటప్పుడు,వచ్చేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించండి. రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండండి, వాహనాలను నడిపేటప్పుడు ఏకాగ్రతతో వ్యవహరించండి.సోషల్ మీడియాకు దూరం విద్యా సంవత్సరంలో మీ సమయం చాలా విలువైనది. సోషల్ మీడియాలో అనవసరమైన సమయాన్ని గడపడం వల్ల చదువుపై దృష్టి తగ్గుతుంది. మీ లక్ష్యంపై పూర్తి దృష్టి పెట్టండి దురలవాట్లకు స్వస్తి డ్రగ్స్ మరియు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండండి. ఇవి మీ ఆరోగ్యాన్ని, భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తాయి. చెడు స్నేహాలకు దూరంగా ఉండి, మంచి అలవాట్లను పెంపొందించుకోండి.సైబర్ భద్రత తెలియని వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లను క్లిక్ చేయవద్దు.వ్యక్తిగత వివరాలను, బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి.

మీ ఉన్నత లక్ష్యాల సాధనలో క్రమశిక్షణే మీ అసలైన ఆయుధం. ఈ విద్యా సంవత్సరం మీకు విజయవంతం కావాలని ఆశిస్తున్నాను అన్నారు.

# గాంధారి మండలం నాగ్లూర్‌లో విషాదం

అటవీ ప్రాంతంలో వ్యక్తి ఆత్మహత్య



**గాంధారి, జూన్ 17 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని నాగ్లూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అటవీ ప్రాంతంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై మహేందర్ వివరాలను వెల్లడించారు.ఎస్. ఐ తెలిపిన వివరాల ప్రకారం నాగ్లూర్ గ్రామానికి చెందిన బాలగొల్ల స్వప్న ఏ నిఖితభాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె భర్త బాలగొల్ల సుధాకర్ (తండ్రి లింగారావు) జూన్ 15వ తేదీన ఉదయం 11 గంటల సమయంలో భార్యతో కలిసి తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. మధ్యాహ్నం సుమారు 3 గంటల ప్రాంతంలో సుధాకర్ అడవి వైపు నడుచుకుంటూ వెళ్లి తిరిగి రాలేదు.గతంలో కూడా సుధాకర్ ఇలాగే కొన్ని రోజుల పాటు బయట తిరిగొచ్చే అలవాటు ఉండటంతో, కుటుంబ సభ్యులు ఆ రోజు రాత్రి వరకు వేచి చూశారు. అయినప్పటికీ తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్ల వద్ద వెతికారు. ఈ క్రమంలో గాలింపు చేపట్టిన వారికి, నాగ్లూర్ పల్లెమీది అటవీ ప్రాంతంలో సుధాకర్ ఒక ఉలువ చెట్టుకు తన లుంగీతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. బాధిత భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై మహేందర్ తెలిపారు.

# ఆత్మీయ అభినందన సత్కారం పొందిన సర్పంచ్

షేక్ సలేహా సుల్తానా ఫైజోద్దీన్




**రామారెడ్డి జూన్ 17 (ప్రజాజ్యోతి)** హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఆత్మీయ అభినందన సత్కారం పొందిన రంగంపేట్ గ్రామ సర్పంచ్ షేక్ సలేహా సుల్తానా ఫైజోద్దీన్, 16 న హైదరాబాద్ రవీంద్రభారతిలో బీసీ టైమ్స్,బీసీ సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన బీసీ ముస్లిం సర్పంచుల ఆత్మీయ అభినందన సత్కారం కార్యక్రమంలో రంగంపేట్ గ్రామ సర్పంచ్ షేక్ సలేహా సుల్తానా ఫైజోద్దీన్ కి అరుదైన గౌరవం దక్కింది.రవీంద్ర భారతి వేదిక పై రంగంపేట్ గ్రామ సర్పంచ్ కి శాలువతో ఘనంగా సన్మానించి, మెమొంటోను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ రవీంద్రభారతిలో సన్మానం పొందడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, మా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహాయ సహకారాలతో, మా రంగంపేట్ గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తూ, గ్రామానికి మెరుగైన సేవలను అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర చైర్మన్,మాజీ డిజిపి పూర్ణ చందర్రావు,తొలి వెలుగు రఘు, బీసీ టైమ్స్ అధ్యక్షులు సూర్యారావు, మాజీ ఐఏఎస్, మాజీ వాక్ బోర్డ్ ఎండి వాహీద్ ఆలీ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్ ఆలీ, సంచార ముస్లిం బిసి ఈ రాష్ట్ర అధ్యక్షులు షేక్ షేర్ ఆలీ,ఎండి షాదుల్లా,షేక్ హమీద్,ఎండి ఖాసిం, తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అండదండలే రైతులకు తోవ లేకుండా చేస్తున్న నాయకులు

**బిఅధికారుల అండదండలతోనే సాగునీటి కాలువలను కబ్జా బిపట్టించుకోని అధికారులు బిమరికొన్ని ప్రాంతాల్లో సాగునీటి కాలువలను మురికి కూపాలుగా మారుస్తున్న వైనం**





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి )జూన్ 17** ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి పెద్ద చెరువు నుండి వచ్చే సాగునీటి కాలువలను కొన్ని గ్రామాలలో కబ్జా చేస్తూ కొన్ని ప్రాంతాల్లో మురికి కాలువలుగా.. మరికొన్ని ప్రాంతాల్లో సాగునీటి కాలువనే 12 పిట్ల రోడ్డుగా మలుచుకుంటున్నారు, ఈ మేరకు ఇందల్వాయి మండలంలోని తీర్మాన్ పల్లి గ్రామంలో గత కొన్ని దశాబ్దాలుగా సాగునీటి కోసం ఏర్పాటుచేసిన కాలువలను పాలకులు అధికారుల మద్దతుతో యదేచ్ఛగా కాలువల కబ్జాకు పాల్పడుతున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు, దీనిపై స్థానిక తహసిల్దార్ తో పాటు పోలీసులకు జిల్లా కలెక్టర్కు సమాచారం అందించిన కనీస స్పందన లేదని మండల ప్రజలు, ముఖ్యంగా తిరుమనపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు, పట్ట పగలు నల్ల మట్టితో రోడ్డును తడిపించేలా సాగునీటి కాలువను పూడ్చివేస్తున్న అటువైపు కన్నెత్తి చూడని అధికారుల తీరుపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, అటువైపు ప్రజాప్రతినిధుల అండదండలు భూములు ఉండడమే దీనికి నిదర్శమని పలువురు ఆరోపణలు చేస్తున్నారు, అయినా స్థానిక తహసిల్దార్ బాలయ్య కనీసం సంఘటన స్థలానికి వెళ్లకుండానే నిర్లక్ష్య సమాధానాలు చెప్తున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు, దశాబ్దాల క్రితం ఇందల్వాయి పెద్ద చెరువు నుండి సుమారుగా ఏడు గ్రామాలకు సాగునీరు అందలేదని గుర్తు చేశారు, అలాంటి సావు నీరు కోసం ఏర్పాటుచేసిన మాటు కాలువలను ప్రస్తుత పాలకులు అధికారులు కుమ్మక్కై కబ్జాలు చేస్తూ తమ తమ సొంత పొలాలకు రోడ్డుగా మార్చుకుంటున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై పలువురు అసంతృప్తి చేస్తున్నారు, అధికారులు ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల అవసరాల మేరకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపాల్ రెడ్డి అధికారులను ఆదేశిస్తున్న ఆచరణలో మాత్రం కొనసాగరం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు మాటు కాలువను కబ్జా చేసి రోడ్డుగా మలిచిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు, అట్టి జెసిబి ని ట్రాక్టర్లను సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

# యూరియా యాప్‌తో రైతులకు మేలు. వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్



**ఎడపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారిందని ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్ తెలిపారు. యాప్ ద్వారా రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను సులభంగా బుక్ చేసుకొని యూరియా ను పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. మండలంలో వానాకాలం 2026 సీజన్‌కు 12,500 ఎకరాల సాగుకు సుమారు 25 వేల యూరియా బస్తాలు అవసరమవుతాయని, ఇప్పటి వరకు రైతులు యాప్ ద్వారా 14,949 బస్తాలను బుక్ చేసుకుని తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఆండ్రాయిడ్ ఫోన్ కలిగిన రైతులు ఇంటి వద్ద నుంచే యాప్ ద్వారా బుకింగ్ చేసుకుంటుండగా, సాధారణ ఫోన్లు కలిగిన రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు), వ్యవసాయ శాఖ సిబ్బంది, సహకార సంఘాల ప్రతినిధులు, ప్రైవేటు డీలర్లు మరియు యాప్ వినియోగం తెలిసిన రైతులు సహకరిస్తున్నారని తెలిపారు. యాప్ వినియోగంలో వంద మందిలో ఒకరు లేదా ఇద్దరికి మాత్రమే సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని, అలాంటి సమస్యలను వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే పరిష్కరిస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం మండలంలో రెండో విడత యూరియా పంపిణీ కొనసాగుతోందని, శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎకరానికి రెండు బస్తాల చొప్పున శాస్త్రీయంగా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. అధికంగా యూరియా, రసాయన ఎరువుల వినియోగం వల్ల భూమిలో కర్బన శాతం తగ్గి నీటిని నిల్వ ఉంచే సామర్థ్యం దెబ్బతింటుందని రామేశ్వర్ తెలిపారు. భూమిలో కనీసం ఐదు శాతం కర్బన శాతం ఉండాల్సి ఉండగా ప్రస్తుతం అది మూడు నుంచి ఐదు శాతం మధ్యే ఉందని పేర్కొన్నారు. కర్బన శాతం మరింత తగ్గితే భూమి సారవంతత కోల్పోయి పంటల దిగుబడులు ప్రభావితమవుతాయని హెచ్చరించారు. రైతుల శ్రేయస్సు, భూముల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగానే ప్రభుత్వం యూరియా యాప్ విధానాన్ని అమలు చేస్తోందని, రైతులు కూడా సహకరించి యాప్ ద్వారానే యూరియా కొనుగోలు చేస్తున్నారని, దీంతో రైతులు సంతృప్తిగా ఉన్నారని ఆయన తెలిపారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేయాలి- యూనివర్సిటీ కార్యదర్శి సమీర్

**తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రధాన క్యాంపస్‌లో ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ముందు ప్లకార్డు ప్రదర్శించడం జరిగింది**




**డిచ్ పల్లి ( ప్రజా జ్యోతి)జూన్ 17** ఈ సందర్భంగా యూనివర్స్ కార్యదర్శి సమీర్ మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఫార్మసీ కళాశాల లేకపోవడంతో దీఖూజ పూర్తి చేసిన వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. బీఫ్రాష్త్రుతీఝుఎఎ చదవాలంటే 250–350 కి.మీ దూరం వెళ్లి ప్రైవేట్ కళాశాలల్లో లక్షల ఫీజులు చెల్లించాల్సి వస్తోంది. ఇది గ్రామీణ, వెనుకబడిన విద్యార్థులకు పెను భారంగా మారింది" అని తెలిపారు. విద్యార్థుల సమస్యపై స్థానిక కాంగ్రెస్ నేతలను పలుమార్లు కలిసి వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి స్పందన లేదు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటం సరికాదు. ప్రభుత్వం వెంటనే స్పందించి, 2026–27 విద్యా సంవత్సరం నుండి తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ప్రారంభించేలా +.ా జారీ చేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి అనిల్ నాయకులు పవన్,మహేష్,సిద్ధు,నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి నూతన చైర్మన్గా ఎస్ కే రియాజ్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 17** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎస్ కే రియాజును ఎన్నుకోవడం అయినది ఉపాధ్యక్షులుగా మూడేగామ సాయిలు. క్యాషియర్ గా తేలు రాములు. గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ ఎన్నికల్లో గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన ఎస్ కే రియాజ్ మాట్లాడుతూ. తనపై గ్రామ ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయగలరని అన్నారు గ్రామ ప్రజలు సంక్షేమం కొరకు అంకిత భావంతో పనిచేస్తానని అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని రియాజ్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సేవలు అందిస్తానని ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని రియాజ్ అన్నారు. అనంతరం ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడిన మూడేగా సాయిలు గ్రామ ప్రజలకు అభివాదాలు చేస్తూ. శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ గంగమని గంగారం మాట్లాడుతూ ఏ చైర్మన్ వచ్చినా ఎవరొచ్చినా ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన అన్నారు ఉప్పసర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి సమస్యలైనా వీడీసీ సభ్యులు ముందుండి నడిపించాలని శ్రీనివాస్ అన్నారు సంవత్సరంలో జరిగే ప్రతి పనిలో ముందుండి మీ వంతు కృషి అందించాలని శ్రీనివాస్ అన్నారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడ్డ కార్యవర్గ సభ్యులు క్యాషియర్ తేలు రాములు. మంగలి భూమేష్. ఎడిపల్లి నడిపి సాయిలు. బండి సుదర్శన్. తుమ్మల సత్యం. సాకలి పెద్ద సాయిలు. బాగిర్తి నారాయణ. ఈ నడిపి సాయిలు. ఎండి అమీనుద్దీన్ షేక్ ఖాదర్ పాషా కే గణేష్ మాణిక్యం. నావల్ల గంగాధర్ బుట్టి గంగాధర్ దాసరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## సత్యవ్వ కుటుంబానికి ధైర్యం చెప్పిన మాజీ మంత్రి ముండ వెంకటేశ్వరరావు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 17** ఇందల్వాయి మండల కేంద్రంలోని దూసగం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నీరెడ్డి సత్యవ్వ తల్లి గత నెలలో వడదెబ్బ కారణంగా మృతి చెందిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో ఆమె కుటుంబ సభ్యులను మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు ఉప సర్పంచ్ జరుగు రవి తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా సత్యం కుటుంబ సభ్యులను కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు కుటుంబ పెద్దను కోల్పోవడం బాధాకరమైన విషయమని అయితే అధైర్య పడకుండా ముందుకు సాగాలని ఆయన ఓదార్పు పలికారు. అనంతరం మాజీ మంత్రి మండల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. సత్య కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ద్వారా కుటుంబానికి అందాల్సిన ప్రయోజనాల అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బొక్క గంగాధర్ జ్యోతి ఉపసర్పంచ్ రవి స్థానిక నాయకులు పాల్గొన్నారు

## గన్నారం గ్రామానికి రెండు మహిళా భవనాలు మంజూరు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 17** ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రెండు మహిళా భవనాలు మంజూరు కావడం పట్ల డ్వాక్రా మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఒక్కో భవనానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరైనట్లు గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. మహిళలను గుర్తుంచుకొని వారికి ఉపయోగపడే విధంగా మహిళా భవనాలను మంజూరు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ భవనాల మంజూరుకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి చేసిన కృషి, సహాయ సహకారాలు ఎంతో కీలకమని తెలిపారు. అలాగే మండల అధ్యక్షురాలు, ఏపీఎం, సీసీలు మరియు సంబంధిత అధికారుల కృషి ఫలితంగానే ఈ నిధులు మంజూరయ్యాయని అన్నారు. గ్రామ మహిళల అభివృద్ధికి ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని, మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇవి దోహదపడతాయని డ్వాక్రా మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు పాల్గొన్నవారు ఉప సర్పంచ్ వెంకట్ పంచాయతీ సెక్రెటరీ శ్వేత ఏఈ కిరణ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డ్ నెంబర్లు మహేష్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రాజన్న రమాకాంత్ కుమ్మరి సాయిలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# మెట్రోలో బ్లేమ్ గేమ్



**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగర రవాణా ముఖచిత్రాన్ని మార్చేయాల్సిన మెట్రో రైల్ ఫేజ్–2 విస్తరణ ప్రాజెక్టు ఇప్పుడు తీవ్రమైన రాజకీయ చదరంగంలో చిక్కుకుంది. కేవలం మౌలిక వసతుల ప్రాజెక్టుగా సాగాల్సిన మెట్రో వ్యవహారం కాస్తా, ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర రాజకీయ యుద్ధానికి దారితీసింది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మొదటి దశ మెట్రోను దాదాపు ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ ముగిసిందని, జపాన్ ఆర్థిక సాయంతో ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తక్కువ వడ్డీకి రూ. 13,600 కోట్ల రుణం లైన్ క్లియర్ అయిందని భావిస్తున్న తరుణంలో కేంద్రం నుంచి బ్రేకులు పడ్డాయనే వార్త ఒక్కసారిగా దుమారం రేపింది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎల్ అండ్ టీ సంస్థ మొదటి దశలో భారీ నష్టాలు రావడంతో రెండో దశ 122 కిలోమీటర్ల విస్తరణను చేపట్టేందుకు నిరాకరించిందని తెలిపారు. కేంద్రం సూచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం రూ. 30,000 కోట్ల విలువైన మెట్రో ఆస్తులను రూ. 15,000 కోట్లకు కొనుగోలు చేయడానికి సిద్ధపడిందని, జపాన్ సంస్థ నుంచి వచ్చిన రూ. 13,600 కోట్ల రుణాన్ని ఐఆర్ఎఫ్సీ ద్వారా కేవలం 4 శాతం వడ్డీకే రీఫైనాన్స్ చేయడానికి అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్ర వాటాగా రూ. 1,400 కోట్లు కూడా చెల్లించామన్నారు. అయితే, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి రాజకీయ కారణాలతో, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్‌లను కలిసి ఈ నిధుల బదిలీని అడ్డుకున్నారని రేవంత్ తీవ్రంగా ఆరోపిస్తున్నారు. కిషన్ రెడ్డి పగలు బీజేపీలో, రాత్రి వేళ బీఆర్ఎస్ నేత కేటీఆర్ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ కేంద్రానికి ఇష్టం లేకపోతే ఎన్ఓసీ ఇస్తే రాష్ట్రమే పూర్తి భారాన్ని మోస్తుందని సవాల్ విసిరారు.ముఖ్యమంత్రి ఆరోపణలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అంతే తీవ్రంగా ఖండిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్–2 కు వ్యతిరేకం కాదని, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఇప్పటికే దీనికి సూత్రప్రాయ ఆమోదం తెలిపారని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ వ్యయంలో 50 శాతం నిధులు కేంద్రమే ఇవ్వబోతోందని, ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసేటప్పుడు సమగ్ర పరిశీలన అవసరమని పేర్కొన్నారు. తనపై రేవంత్ రెడ్డి చేస్తున్నవన్నీ అభూతకల్పనలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యం చెందిందని, ప్రజా వ్యతిరేకత నుంచి దృష్టి మళ్లించడానికే ఈ మెట్రో డ్రామా ఆడుతున్నారని రివర్స్ అటాక్ చేశారు. సీనియర్ జర్నలిస్టులతో కమిటీ వేసి నిజాలు నిరూపిస్తే తాను రాజీనామాకైనా సిద్ధమని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు.ఈ వివాదంలోకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు కూడా ఎంట్రీ ఇచ్చారు. మెట్రో ప్రాజెక్టు ఆలస్యానికి, రుణాల నిలిపివేతకు రేవంత్ రెడ్డి పరిపాలనా అసమర్థతే కారణమని ఆయన విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలోనే మెట్రో మొదటి దశను విజయవంతంగా పూర్తి చేశామని, తాము సిద్ధం చేసిన ఫేజ్–2 రూట్ మ్యాప్‌లను మార్చడం వల్లే ప్రాజెక్ట్ గందరగోళంలో పడిందని కేటీఆర్ మండిపడ్డారు. కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ నిధులు తీసుకురావడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికే బీఆర్ఎస్, బీజేపీలు కలిసి కుట్ర చేస్తున్నాయంటూ రేవంత్ రెడ్డి కొత్త కథలు అల్లుతున్నారని విమర్శించారు.ఈ ముక్కోణపు రాజకీయ యుద్ధం మధ్య నలిగిపోతున్నది మాత్రం సగటు హైదరాబాద్ పౌరుడే. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, చాంద్రాయణగుట్ట, నాగోల్ కారిడార్లను అనుసంధానిస్తూ ప్రతిపాదించిన 122 కిలోమీటర్ల భారీ విస్తరణ ఇప్పట్లో పట్టాలెక్కేలా కనిపించడం లేదు. ఎల్ అండ్ టీ నుంచి మొదటి దశ మెట్రో ఆస్తుల బదిలీ, రుణాల టేకోవర్ సవ్యంగా సాగితేనే రెండో దశకు అంతర్జాతీయ బ్యాంకుల నుంచి నిధులు సమకూరుతాయి. ఇప్పుడు ఐఆర్ఎఫ్సీ లోన్ క్లియరెన్స్ పెండింగ్‌లో పడటం ప్రాజెక్టు టైమ్‌లైన్‌ను దెబ్బతీస్తుంది. టెక్నికల్ కారణాల కంటే ఇక్కడ ఇగోలు, రాజకీయ ప్రయోజనాలే ఎక్కువైపోయాయి. కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోతే మెట్రో వంటి మెగా ప్రాజెక్టులు ముందుకు పడవు.గ్లోబల్ సిటీగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు ట్రాఫిక్ కష్టాలు తీరాలన్నా, రియల్ ఎస్టేట్ రంగానికి ఊపు రావాలన్నా మెట్రో ఫేజ్–2 అత్యంత కీలకం. దేశంలోని అహ్మదాబాద్, ఉత్తరప్రదేశ్, వైజాగ్ వంటి నగరాలకు మెట్రో నిధులు వస్తున్నప్పుడు హైదరాబాద్‌కు ఎందుకు ఆలస్యం అవుతుందనే రాష్ట్ర ప్రభుత్వ వాదనలో కొంత నిజం ఉన్నప్పటికీ.. కేవలం ఢిల్లీపై నిందలు వేసి చేతులు దులుపుకుంటే సరిపోదు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కనబెట్టి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరూ కూర్చుని, కేంద్ర అధికారులతో మాట్లాడి ఈ రూ. 13,600 కోట్ల లోన్ క్లియరెన్స్‌ను సాధించడమే నగరానికి శ్రేయస్కరమని లేదంటే 'మెట్రో విస్తరణ' కేవలం కాగితాలకే పరిమితమై, గాల్లో దీపంలా మారే ప్రమాదం ఉందని ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# కాంగ్రెస్‌లో కోల్డ్ వార్...



**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో అంతర్గత పరిణామాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన తరుణంలో.. కీలక నేతల మధ్య అభిప్రాయ బేధాలు ఒక్కొక్కటిగా బహిర్గతమవుతున్నాయి. ఇటీవల మాజీ మంత్రి షబ్బీర్ అలీ చేసిన వ్యాఖ్యల దుమారం పూర్తిగా చల్లారకముందే.. తాజాగా తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో చేసిన 'హిట్లర్' వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ బహిరంగంగానే అసమ్మతి వ్యక్తం చేయడం ఇప్పుడు రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.. పీసీసీ చీఫ్ క్లారిటీ ఇటీవల ఒక ప్రైవేట్ న్యూస్ ఛానల్ నిర్వహించిన టాక్ షోలో పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్‌కు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. గతంలో బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పాలనలో కొన్నిసార్లు హిట్లర్ లాంటి కఠిన నిర్ణయాలు కూడా అవసరమనే కోణంలో వ్యాఖ్యానించారు. దీనిపై యాంకర్ ప్రశ్నించగా పీసీసీ చీఫ్ ఏమాత్రం సంకోచించకుండా తన అసంతృప్తిని బయటపెట్టారు. "సీఎం రేవంత్ రెడ్డి చేసిన హిట్లర్ వ్యాఖ్యలతో నేను ఏకీభవించను. అది పూర్తిగా ఆయన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. హిట్లర్‌ను ప్రపంచవ్యాప్తంగా ఒక క్రూరమైన నియంతగా.. విలన్‌గా భావిస్తారు. అలాంటి వ్యక్తిని ఎవరూ ఆదర్శంగా తీసుకోలేరు.. ఆయన చర్యలను సమర్థించలేం" అని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. అంతేకాదు ఈ అంశంపై ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్టాన వర్గాల్లో కూడా అంతర్గతంగా చర్చ జరిగినట్లు ఆయన వెల్లడించడం విశేషం. గాంధీ సిద్ధాంతాలను నమ్మే కాంగ్రెస్ పార్టీలో ఇలా నియంతల ప్రస్తావన రావడం సరికాదనే భావన ఆయన మాటల్లో వ్యక్తమైంది. హైడ్రా చర్యలపై కీలక వ్యాఖ్యలు ఇదే ఇంటర్వ్యూలో హైదరాబాద్‌లో సంచలనం సృష్టిస్తున్న హైడ్రా పనితీరుపై కూడా మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నగరంలో చెరువుల పరిరక్షణకు.. అక్రమ నిర్మాణాల తొలగింపునకు హైడ్రా చర్యలు అవసరమేనని ఆయన అంగీకరించారు. అయితే అదే సమయంలో బాధితుల పక్షాన నిలబడతానని హామీ ఇచ్చారు. హైడ్రా చర్యల వల్ల పేదలకు లేదా ఎవరికైనా అన్యాయం జరిగిందని తన వద్దకు వస్తే, వారికి ఖచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. కొన్ని సందర్భాల్లో క్షేత్రస్థాయిలో అధికారుల తొందరపాటు చర్యల వల్ల తప్పులు జరిగి ఉండవచ్చని.. అలాంటి వాటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారుప్రతిపక్షాల విమర్శలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయానికి భిన్నంగా రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి లాంటి పీసీసీ చీఫ్ బహిరంగంగా స్పందించడం ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. దీనిని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నేతలు అస్త్రంగా మార్చుకున్నారు. "ముఖ్యమంత్రి వైఖరి పార్టీ నేతలకే నచ్చడం లేదనడానికి ఇదే నిదర్శనం" అని గులాబీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు ఇటీవల కొన్ని మీడియా సంస్థల్లో తనపై వచ్చిన నెగెటివ్ కథనాల వెనుక కాంగ్రెస్ పార్టీలోని కొందరు కీలక నేతల హస్తం ఉందనే అనుమానంతో పీసీసీ చీఫ్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అప్పటి నుంచి ఆయన కొందరు ముఖ్య నేతలతో కాస్త దూరంగానే ఉంటున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో సాగుతోంది. మొత్తానికి షబ్బీర్ అలీ వ్యాఖ్యల వివాదం.. పీసీసీ చీఫ్‌పై మీడియా కథనాలు.. ఇప్పుడు రేవంత్ వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ ఓపెన్ స్టేట్‌మెంట్స్.. ఇవన్నీ తెలంగాణ కాంగ్రెస్‌లో 'కోల్డ్ వార్' నడుస్తోందనే అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో ఎలాంటి రాజకీయ మలుపులు తిరుగుతాయో చూడాలి

# సోలార్ ప్యానెల్స్ తో జలమండలి

**హైదరాబాద్ :** జలమండలికి పెరుగుతున్న విద్యుత్ వినియోగం, అదే స్థాయిలో అందుతున్న భారీ కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవడానికి సౌర విద్యుత్ ఉత్పత్తి వైపు అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టును మూడు దశల్లో చేపట్టాలని నిర్ణయించుకోగా, తాజాగా దీనికి కార్యాచరణ సిద్ధమైంది.మొదటి దశలో భాగంగా మల్లారం, పెద్దాపూర్, కొండపాక ప్రాంతాల్లో రూ. 383 కోట్ల వ్యయంతో భారీ సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్లాంట్ల ద్వారా 67.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలోనే ఈ పనుల కోసం టెండర్లు పిలవడానికి వాటర్ బోర్డు సిద్ధమైంది.నగరానికి సరఫరా చేస్తున్న నీటిలో కృష్ణా, గోదావరి నదుల నుంచి ఎత్తిపోతల ద్వారా వస్తున్న నీరే కీలకం. మంజీర జలాలు కూడా పాక్షికంగా ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి ఉండటంతో, జలమండలికి భారీగా విద్యుత్ అవసరమవుతోంది. ప్రస్తుతం జలమండలి నెలకు రూ. 120 కోట్ల మేర విద్యుత్ ఛార్జీలను చెల్లిస్తోంది.జలమండలికి అనేక ప్రాంతాల్లో సొంత ఖాళీ స్థలాలు ఉండటమే కాకుండా, పలుచోట్ల భారీ రిజర్వాయర్లు ఉండటం వల్ల సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు పరిస్థితులు ఎంతో అనుకూలంగా ఉన్నాయి. తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీఆర్ఈడీసీఓ) సమన్వయంతో ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని 72 ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందని జలమండలి అధికారులు గుర్తించారు.

## ఆర్డీఓ ఎం విజయ కుమారి.బోధన్ లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల తో శాసనసభ సమావేశం నిర్వహించారు..



**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 17**..బోధన్ నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో శాసనసభ సమావేశం ఏర్పాటు చేశారు బోధన ఆర్డిఓ ఎం విజయ కుమారి రాజకీయ పార్టీ ప్రతినిధులతో బిఎల్ఎల ను.పిఎస్ల వారీగా నియమించుట కొరకు యేసయ్య 2026 షెడ్యూల్ గురించి ఎన్నిమరేషన్ ఫారం నింపే విధానం గురించి బిఎల్ఎల కార్యకలాపాలలో పాటించవలసిన నిబంధనల గురించి లో ఎస్ ఐ ఆర్. పలు అంశాలు గురించి చర్చించడం జరిగింది

## జ్యోయలుక్కాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రి పంపిణీ.



**బోధన్ ఆర్ సి జూన్ 17 (ప్రజాజ్యోతి):** నిజామాబాద్‌లోని జోయలుక్కాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవీపేట్ మండలం ఫాకీరాబాద్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, కంపాస్ బాక్స్‌లు, పెన్సిల్స్, ఎరేజర్లు, షార్పనర్లు, టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిల్స్, గొడుగు లాంటి తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ హాజరై విద్యార్థులకు సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించిన విద్యా సామగ్రిని సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి జోయలుక్కాస్ సంస్థ అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోయలుక్కాస్ నిజామాబాద్ బృందం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్కోల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీలో పాల్గొన్న : ఎంఈ ఓ రాములు నాయక్




**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 17** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం పాల్గొన్న ఎంఈఓ రాములు నాయక్,సర్పంచ్ సంద్ర లతా శంకర్, ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుచిలుక శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు

## పెద్దవాల్గాట్ -పారిశుధ్య కార్మికులకు సామాగ్రి పంపిణి





**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 17** సిరికొండ మండలం పెద్దవాల్గొట్ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమలు కార్మికులకు గ్రామపంచాయతీ కార్యవర్గం వస్తు సామాగ్రి పంపిణి చేయడం జరిగింది గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి తారాచంద్,సర్పంచ్ వనిత నర్సింగ్ ఉప సర్పంచ్ రాములు, నర్సారెడ్డి పంచాయతీ కార్యదర్శి రాజు, కారోబార్ చింటూ పాల్గొన్నారు



# లంకా దహనం సీత చేస్తే..

అలియాభట్, శార్వరి వాఘ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఫిమేల్ ఓరియెంటెడ్ స్పైథ్రిల్లర్ 'ఆల్ఫా' సినిమా ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు. యశ్‌రాజ్ ఫిల్మ్ స్పై యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రానుంది. ఇందులో అలియాభట్ గూఢచారి పాత్రలో కనిపించనుంది. దేశానికి వ్యతిరేకంగా 'ఆల్ఫా' పేరుతో ప్రతినాయకుడు నడిపే మిషన్‌ను అడ్డుకోవడమే లక్ష్యంగా అలియాభట్ బృందం చేసిన సాహసాలు ఏమిటన్నదే ఈ సినిమా ఇతివృత్తం. హై ఇంటెన్సిటీ యాక్షన్‌తో ట్రైలర్ ఆద్యంతం థ్రిల్‌ని పంచింది. బాబీడియోల్ క్రూరుడైన విలన్ పాత్రలో కనిపించాడు. 'సీత లంకాదహనం చేస్తే ఎలా ఉంటుందో చూడాలనుకుంటున్నారా' అంటూ అలియాభట్ చెప్పిన డైలాగ్ ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఆదిత్యచోప్రా నిర్మాణంలో శివ్ రవాలీ దర్శకత్వం వహించిన ఈ సినిమా జూలై 3న ప్రేక్షకుల ముందుకురానుంది.




# మరో మార్క్ దాటేసిన 'పెద్ది'

రామ్ చరణ్ హీరోగా నటించిన 'పెద్ది' సినిమా మరో ఘనత సాధించింది. ఇప్పటికే ప్రేక్షకుల్ని అలరించిన ఈ చిత్రం.. ఇప్పుడు కలెక్షన్లలో రూ.400 కోట్ల మార్క్ ని అందుకుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చేసింది. పోస్టర్‌ని సోషల్ మీడియాలోనూ పంచుకున్నారు. విలేజీ స్పోర్ట్స్ డ్రామాగా తీసిన 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్.. క్రికెటర్, రెజ్లర్, పారా రన్నర్‌గా కనిపించాడు. విడుదలకు ముందు చాలానే హైప్ ఏర్పడింది గానీ టాక్ మాత్రం తేడా కొట్టేసింది. సినిమా చూసిన చాలామంది రామ్ చరణ్ యాక్టింగ్ బాగుందని మెచ్చుకున్నారు కానీ కథ పరంగా లోటుపాట్లు ఎత్తిచూపారు. మరీ ముఖ్యంగా జాన్వీ కపూర్ చేసిన అచ్చియమ్మ పాత్రని చూపించిన విధానంపై విపరీతమైన విమర్శలు వచ్చాయి. దీంతో అనుకున్నంత వసూళ్లు రాలేదనేది వాస్తవం. జాన్వీ కపూర్ పాత్రకు సంబంధించిన సీన్స్ తీసేశారు. దర్శకుడు బుచ్చిబాబు కూడా సారీ చెప్పాడు. ఇలా ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూ వచ్చిన 'పెద్ది' సినిమా ఎట్టకేలకు రూ.400 కోట్ల కలెక్షన్ల మార్క్‌ని అయితే దాటేసింది. ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రంగా ఇది ఘనత సాధించింది. మరి రూ.500 కోట్లు వస్తాయా అంటే సందేహమే. ఎందుకంటే థియేటర్లలో ఈ చిత్రం హవా దాదాపుగా తగ్గిపోయింది. మరో రెండు వారాలు ఆగితే ఓటీటీలోకి కూడా వచ్చేస్తుంది. అదే టైంలో స్కూల్స్ కూడా తెరిచేశారు కాబట్టి ఫ్యామిలీ ఆడియెన్స్ థియేటర్లకు వచ్చే అవకాశం పెద్దగా లేదని చెప్పొచ్చు.

# 'మైసా'లో నక్సలైట్‌గా?

అగ్ర కథానాయిక రష్మిక మందన్న నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాల్లో రష్మిక ఫెరోషియస్ లుక్స్‌తో సర్‌ప్రైజ్ చేసింది. ఈ సినిమాలో ఆమె గోండు తెగకు చెందిన గిరిజన మహిళ పాత్రను పోషిస్తున్నది. కెరీర్‌లో తొలిసారి ఫుల్‌లెంగ్త్ యాక్షన్ రోల్‌చేస్తుండటంతో ఈ సినిమా విషయంలో రష్మిక మందన్న ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో ఆమె నక్సలైట్ పాత్రలో కనిపించనుందని తెలిసింది. వ్యవస్థపై ధిక్కార స్వరం వినిపించే ధీరోదాత్తురాలైన గిరిజన మహిళగా ఆమె పాత్ర అత్యంత శక్తివంతంగా సాగుతుందని చెబుతున్నారు. అయితే ఆమె పాత్ర తాలూకు అసలైన వివరాలు తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. పాన్ ఇండియా రిలీజ్ కానుంది.





# సేవ్ ది టైగర్స్' సీజన్ 3 ప్రీమియర్ సక్సెస్

సోమవారం సాయంత్రం హైదరాబాద్ ఏఎమ్‌బీ సినిమాస్‌లో 'సేవ్ ది టైగర్స్ సీజన్ 3' గ్రాండ్ ప్రీమియర్ వేశారు. దీనికి అద్భుతమైన స్పందన లభించింది. పలువురు సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరు కాగా వారితో పాటు అతిథులు, నటీనటులు, సాంకేతిక బృందం.. ఇలా అందరూ కలిసి సీజన్3ని ఎంజాయ్ చేశారు. సేవ్ ది టైగర్స్ 3 స్పెషల్ సెలబ్రిటీ ప్రీమియర్ వేడుకలో హీరో సందీప్ కిషన్, కామాక్షి భాస్కర్ల, రాగ్ మయూర్, బిగ్ బాస్ తెలుగు 5 విజేత వీజే సన్నీ, కళ్యాణ్ పడాలా (బిగ్ బాస్ సీజన్ 9 విజేత), చైతన్య రావు, వెంకటేష్ కాకుమాను, కార్తిక్ రత్నం, ఆదిత్య మండల, శ్రీనాథ్ మాగంటి, జబర్దస్త్ కమెడియన్ ముక్కు అవినాష్, నిరుపమ్, కిరీటి దామరాజు, మానస్ తదితరుల పాల్గొన్నారు. సేవ్ ది టైగర్స్ సీజన్ 3.. ఈ శుక్రవారం నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967